


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

14 సోమవారం సెప్టెంబర్ 2026 పేజీలు: 3


## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు అందరికీ అందుతాయి

- **చండూరు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు వంగరి యాదయ్య యాదవ్**



**నల్లగొండ-సెప్టెంబర్ 13( సత్యనిష్ట):** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే సంక్షేమ పథకాలు అందరికీ అందుతాయని నల్గొండ జిల్లా చండూరు కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు వంగూరి యాదయ్య యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చండూరు మండలంలోని తాస్కాని గూడెం గ్రామానికి 17 ఇందిరమ్మ ఇల్లు మంజూరుఅయ్యాయని అన్నారు. తాను 25 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నారని అన్నారు. యూత్ కాంగ్రెస్ లో కూడా పనిచేశానని అన్నారు.ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలకు వినాయక చవితి ,దసరా ,దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## మారేపల్లి గ్రామ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

- **గ్రామ సర్పంచ్ వడ్డేగోని సరస్వతి లక్ష్మయ్య**



**నల్లగొండ-సెప్టెంబర్ 13( సత్యనిష్ట)**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించు కుని గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో, భక్తిశ్రద్ధలతో శాంతి యుత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకోవాలని మారేపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ వడ్డగాని సరస్వతి లక్ష్మయ్య సూచించారు. గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకు ండా ముఖ్యంగా పోలీసులు సూచించిన నిబంధ నలు, మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ తప్పనిస రిగా పాటించాలని సూచించారు.గ్రామంలోని యువత పార్టీలకు అతీతంగా ఒకే తాటిపైకి వచ్చి, పరస్పరం సహకరించుకుంటూ గణపతి నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని ఆకా ంక్షించారు. ఉత్సవాల సందర్భ ంగా ఇతరులకు ఇబ్బంది కలగ కుండా, ప్రజల భద్రతకు ఎలాంటి ఆటంకం లేకుండా కార్యక్రమాలను నిర్వహిం చుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. గ్రామ అభివృద్ధికి పంచాయతీ పాలకవర్గం చేస్తున్న కార్యక్రమాలకు ప్రజలం దరూ సహకరించాలని సర్పంచ్ వడ్డగాని సరస్వతి లక్ష్మయ్య విజ్ఞప్తి చేశారు.

## అమరవీరుల త్యాగాలను -పోరాటాలను నేటి యువతకి స్ఫూర్తి దాయకం



- **సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్**

**సత్య నిష్ట ఆర్ సి హుజుర్నగర్ గరిడేపల్లి:** తెలంగాణ సాయుధ పోరాట త్యాగాలు నేటి యువత కి స్ఫూర్తి దాయకం అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని రంగాపురం గ్రామం లో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా తెలంగాణ సాయుధ పోరాట యోధులు పోటు ఎర్రమ్మ,పోటు రాఘవయ్య గార్ల స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం రజాకార్లకు, భూస్వాములకు, దేశ్ ముఖ్ లు, దొరలకు వ్యతిరేకంగా తుపాకులను చేత పట్టి పోరాటం చేసి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచిపెట్టి వేలాది గ్రామాలను విముక్తి చేసి ప్రజలను వెట్టి చాకిరీ నుండి విముక్తి చేయటానికి తెగించి పోరాడి వేలాది మంది వీరులు అమరులు అయిన చరిత్ర సిపిఐ పార్టీ దని వారి వారసులుగా మనం కూడా నేడు సమాజంలో జరుగుతున్న అన్యాయాలు అక్రమాలపై పోరాటాలను నిర్వహించి, వారి ఆశయ సాధన కోసం మనందరం పని చేయాలని ఆయన ఈ సందర్భంగా కార్యకర్తలను కోరారు.అనంతరం మండల వ్యాప్తంగా బైక్ ర్యాలీని పార్టీ కార్యకర్తలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లవుల రాములు, పోటు సక్కుబయమ్మ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు,గుండు వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి,రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బిల్లా కనకయ్య,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజిరెడ్డి, కుందూరు వెంకటరెడ్డి,పోకల ఆంజనేయులు, రంగాపురం గ్రామ సర్పంచ్ కట్ట కళ్యాణి, కుంభం వెంకటి,పగడాల శ్రీనివాస్, బాలశౌరి, నవీన్ చారి, చెవ్వ ఎంకన్న, సాగి వెంకటేశ్వరరావు, జానపటి సైదులు,ప్రధాని సైదులు ఈశ్వర చారి పంగ గోవిందు, సైదయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పైపులలో ఇరికిన చెట్టు వేర్లు-నిలిచిన నీటి సరఫరా

- **చొరవ తీసుకున్న ఎం.గౌరారం సర్పంచ్ ఊరే లింగయ్య**





**నల్లగొండ-సెప్టెంబర్ 13 (సత్యనిష్ట)**

నల్గొండ జిల్లా ఎం గౌరారం గ్రామంలో మంచినీటి పైపులలో మరియు బోరు నీటి పైపులలో చెట్టు వేర్లు భూమిలో నుండి వచ్చి ఇరుకడంతో నీటి సరఫరా ఆగిపోయింది. నీటి సరఫరా ఆగిపోవడంతో ప్రజలు ఇబ్బంది పడడం చూసిన సర్పంచ్ ఊరే లింగయ్య చొరవ తీసుకొని పైపులలో గడ్డి ఇరికినచోట స్వయంగా ఆయనే పనిమనిషిలతో కలిసి పైపులు పగిలిన చోట గడ్డిని తీశారు. గడ్డి తీసిన తర్వాత పైపులను యధావిధిగా ఫిట్టింగ్ చేశారు. ప్రస్తుతం మంచినీళ్లు మరియు బోర్ వాటర్ సరఫరా మంచిగానే జరుగుతున్నది. చొర తీసుకొని పైపులను రిపేర్ చేయించిన సర్పంచ్ ఉరే లింగయ్యను గ్రామస్తులు అభినందించారు.

## వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

- **కుర్రంపల్లి గ్రామంలో ఫ్లెక్సీలు చించిన వారిపై చర్యలు తీసుకోవాలి:గ్రామ సర్పంచ్ ఓర్సు పెంటయ్య**



**నల్లగొండ-ఫిబ్రవరి13 (సత్యనిష్ట)**

వినాయక చవితి పర్వదినాన్ని కురంపల్లి గ్రామ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, సంతోషకర వాతావరణ ంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా శాంతియుతంగా జరుపుకోవాలని గ్రామ పంచాయతీ సర్పంచ్ ఓర్సు పెంటయ్య పిలుపుని చ్చారు. వినాయక చవితి సందర్భంగా గ్రామంలో ప్రతి ఒక్కరూ పరస్పర సహకారంతో పండుగను నిర్వహించుకోవాలని ఆయన కోరారు. గ్రామంలో ఎలాంటి తగాదాలు, గొడవలు చోటుచేసుకోకుండా ప్రజలంతా సంయమనం పాటించాలని సూచించా రు. పండుగ అనేది ప్రజలందరినీ ఐక్యంగా నిలిపే సందర్భమని, రాజకీయాలు, వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి గ్రామంలో సోదరభావాన్ని పెంపొంది ంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు... ఎన్నికలు సహజంగా వస్తుంటాయి.. పోతుంటాయి.. కానీ ఎన్నికల సమయంలో ఏర్పడిన రాజకీయ విభేదా లను వ్యక్తిగత కక్షలుగా మార్చుకోవడం సరికాదని అన్నారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, విజయం సాధించిన అభ్యర్థులు, ఓటమి చెందిన అభ్యర్థులు అందరూ గ్రామ అభివృద్ధి కోసం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంద న్నారు. గ్రామంలో అందరూ ఒక కుటుంబంలా కలిసి మెలిసి ఉండా లని, వ్యక్తిగత విభేదాల కంటే గ్రామ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.. గ్రామ ప్రజల సహకారం ఉంటే కురంపల్లిని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో గ్రామానికి అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని సర్పంచ్ ఓర్సు పెంటయ్య పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక వసతులు, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. తమ గ్రామంలో బోనాల పండుగ శుభాకాంక్షలు అని పెట్టిన ఫ్లెక్సీలను కొంతమంది పడనివారు చించి వేయడం జరిగిందన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని ఇటీవల కనగల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఫ్లెక్సీలుచించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా సీతారాం ఏచూరి వర్ధంతి



సత్యనిష్ఠ ఆర్ సి హుజూర్నగర్ గరిడేపల్లి

మండల కేంద్రం లోని యమ్ ఎస్ భవన్ లో ఆదివారం సిపిఎం పార్టీ ఆల్ ఇండియా మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి గారి రెండో వర్ధంతి గరిడేపల్లిలో యానాల సోమయ్య అధ్యక్షతన నిర్వహించారు.పార్టీ మండల కార్యదర్శి ఎస్ కె యాకూబ్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి గారు విద్యార్థి దశ నుంచే ఉద్యమాలని చేసి ఆలిండియా స్థాయికి ఎదిగిన మహోన్నతమైన గొప్ప వ్యక్తి ఏచూరి అని అన్నారు ఆయన పార్లమెంటులో ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వానికి చక్కగా నివేదించే వాటి సమస్య ల పరిష్కారం చెయ్యడానికి కృషి చేసారు అని అన్నారు ప్రజా సమస్యల ధ్యేయంగా పనిచేసిన నిజాయితీపరుడు మహోన్నతమైన వ్యక్తి ఏచూరి అని కొని ఆడారు అనంతరం ఆయన చిత్ర పటానికి పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల సైదులు పూల మాలలు వేసి నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దోసపాటి భిక్షం యానాల సోమయ్య మీసాల మట్టయ్య రాయిరాల శ్రీనివాస్ మండవ సైదులు బి శ్రీనివాస్ ఆకుల అరవిందు జలకర పెంటయ్య పాల్గొన్నారు

## కరాటే లో బంగారు పథకాలు సాధించిన చిన్నారులు




నల్లగొండ-సెప్టెంబర్ 13 (సత్యనిష్ఠ)

హైదరాబాద్ నందు తెలంగాణ స్పోర్ట్స్ కరాటే దూ అసోసియేషన్ సైకో కాయ్ కరాటే ఇంటర్నేషనల్ ఇండియా వారి ఆధ్వర్యంలో బీవీఎస్ఆర్ కరాటే అకాడమీ వారు సరూర్నగర్ ఇండోర్ స్టేడియం నందు నిర్వహించిన తెలంగాణ ఇంటర్ డిస్ట్రిక్ట్ కరాటే ఛాంపియన్షిప్ 2026 పోటీలలో నల్గొండ జిల్లా పెద్దవూర మండలం చలకుర్తి గ్రామానికి చెందిన పాతనబోయిన విహాన్ కటాస్ మరియు కుమితే విభాగంలో 2 బంగారు పతకాలు , పాతనబోయిన సుదీక్ష కుమితే విభాగంలో బంగారు మరియు కటాస్ విభాగంలో వెండి పతకాలు సాధించారు .ఈ సందర్భంగా చిన్నారులు మాట్లాడుతూ ఈ విజయం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని నిరంతరం తమ వెంట నుండి ప్రోత్సహిస్తున్న తల్లితండ్రులకు , శిక్షణలో అత్యుత్తమ మెళకువలు నేర్పించి విజయాల వేటలో ముందుండేలా చేస్తున్న కోచ్ మహేష్ నాయక్ కి ధన్యవాదాలు తెలియచేశారు.

# సెప్టెంబర్19న, కోదాడలో, మేఘాజాబ్ మేళా

- **తరలి రానున్న 300 కంపెనీలు.**
- **మూడు నుంచి నాలుగు వేల మందికి ఉద్యోగ అవకాశాలు.**
- **అర్హులైన ప్రతీ యువతీ యువకుడూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.**
- **హాజరు కానున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మంత్రులు శ్రీధర్‌బాబు, లక్ష్మణ్‌కుమార్ తదితరులు.**
- **మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి.**

కోదాద-సెప్టెంబర్ 13, (సత్యనిష్ఠ) కోదాడలో సెప్టెంబర్ 19న నిర్వ హించ నున్న మెగా జాబ్ మేళా ద్వారా మూడు వేల నుంచి నాలుగు వేల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. దాదాపు 300 కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొన నున్నాయని, వేలాది ఉద్యోగ ఖాళీల భర్తీకి అవసర మైన అభ్యర్థుల ను ఎంపిక చేసు కోనున్నాయని తెలిపారు. ఉద్యోగాల కోసం గ్రామీణ యువత నగరాలు, ఇతర రాష్ట్రాల చుట్టూ తిరిగే పరిస్థితిని మార్చి, కంపెనీలనే వారి వద్దకు తీసుకు రావాలన్న సంకల్పంతో ఈ భారీ నియామక కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. కోదాడలో ఆదివారం జాబ్ మేళా ఏర్పాట్ల ను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారుల తో సమీక్ష నిర్వహించారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన విద్యా వంతులైన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని పిలుపునిచ్చారు. అభ్యర్థులు ముందుగా ఆన్‌లైన్ లో పేర్లు నమోదు చేసుకొని, తమ బయోడేటా ఐదు ప్రతులతో ఇంటర్వ్యూల కు హాజరు కావాలని సూచించారు. దాదాపు 300 కంపెనీలు మొత్తం 27 వేల మంది ఉద్యోగుల అవసరం తో కోదాడ కు వస్తున్నాయని మంత్రి తెలిపారు. అందులో కనీసం 15 శాతం అవసరాన్ని తీర్చ గలిగినా మూడు వేల నుంచి నాలుగు వేల మంది యువత కు ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. వేలాది మంది యువతకు ఉపాధి కల్పించి, వారి కుటుంబాల్లో వెలుగు లు నింప గలిగితే అది గొప్ప విజయమే కాకుండా తనకు ఎంతో సంతృప్తి నిచ్చే సందర్భ మవుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభా వంతులైన యువత కు, ప్రముఖ కంపెనీల ప్రతి నిధులకు నేరుగా అను సంధానం కల్పించడమే ఈ జాబ్ మేళా ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. చేతిలో పట్టా, కళ్లలో భవిష్యత్తు పై ఎన్నో కలలు ఉన్నప్పటికీ సరైన సమాచారం,



పరిచయాలు, అవకాశాలు లేక అనేక మంది యువత ఉద్యోగాల కు దూర మవుతున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి యువత ప్రతిభ ను కంపెనీల ముందు ప్రదర్శించేందుకు కోదాడ జాబ్ మేళా బలమైన వేదిక గా నిలుస్తుందన్నారు. ఇది కేవలం ఒక నియామక కార్యక్రమం మాత్రమే కాదని, నిరుద్యోగ యువతకు భరోసా కల్పించే ఉపాధి ఉద్యమ మని అభివర్ణించారు. 2025 అక్టోబర్‌లో హుజూర్‌నగర్ లో నిర్వహించిన మెగా జాబ్ మేళా కు నిరుద్యోగ యువత నుంచి అపూర్వ స్పందన లభించిందని మంత్రి గుర్తుచేశారు. ఆ జాబ్ మేళాకు 40 వేల మందికి పైగా ఆన్‌లైన్ లో పేర్లు నమోదు చేసుకోగా, సుమారు 20 వేల నుంచి 21 వేల మంది అభ్యర్థులు ప్రత్యక్షం గా ఇంటర్వ్యూల కు హాజరయ్యారని తెలిపారు. వారిలో మూడు వేల నుంచి మూడున్నర వేల మంది యువతకు ఉద్యోగావకాశాలు లభించాయని వివరించారు. హుజూర్‌నగర్ జాబ్ మేళా అనుభ వాలను దృష్టిలో పెట్టుకొని కోదాడ లో 40 వేల మంది అభ్యర్థులు హాజరైనా ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. రద్దీని నివారించేందుకు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నియామక ప్రక్రియ కొనసాగేలా ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకున్న అభ్యర్థులకు వేర్వేరు సమయాలను కేటాయించి, క్రమ బద్ధంగా ఇంటర్వ్యూలు నిర్వహించాలని సూచించారు. జాబ్ మేళాలో పాల్గొనే ప్రతి కంపెనీకి ప్రత్యేక ఇంటర్వ్యూ గదులు ఏర్పాటు చేయాలని, ప్రవేశ ద్వారాల వద్ద అభ్యర్థుల కు సహాయ పడేందుకు సమాచార కేంద్రాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. సమాచార ప్రకటన వ్యవస్థ, వాహనాల నిలుపు దల, భోజన సదుపాయాలు, తాగునీరు, అభ్యర్థులు సులభంగా రాక పోకలు సాగించేందుకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల కు అదే రోజు వేర్వేరు విడతల్లో నియామక పత్రాలను అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసన సభా పతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లను ఆహ్వానించి నట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. వారు జాబ్ మేళాకు హాజరై, ఉద్యోగాల కు ఎంపికైన యువతకు నియామక పత్రాలు అందించే అవకాశం ఉందన్నారు. కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతీ రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక నిర్వహణ కమిటీ ని ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కమిటీ ప్రతి రెండు రోజుల కు ఒకసారి సమావేశమై ఏర్పాట్ల పురోగతిని సమీక్షిస్తుందన్నారు. కంపెనీలు, నియామక ప్రక్రియల సమన్వయం, భోజనం, వాహనాల నిలుపుదల, ప్రచారం, సామాజిక మాధ్యమాలు, ఇతర సదుపాయాల కోసం వేర్వేరు కమిటీల ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. సంబంధిత జిల్లాల కలెక్టర్లు వివిధ కంపెనీల యాజమాన్యాల తో మాట్లాడి జాబ్ మేళాలో పాల్గొనేలా చర్యలు తీసు కుంటున్నారని వివరించారు. పరిశ్రమలు, కార్మిక శాఖల తో పాటు ఇతర ప్రభుత్వ విభాగాలు సమన్వయం తో పని చేస్తున్నాయని తెలిపారు. సింగరేణి సంస్థ, పరిశ్రమల శాఖ, ప్రాంతీయ పారిశ్రామిక సంస్థలు జాబ్ మేళా నిర్వహణ కు సహకారం అందిస్తున్నా యని పేర్కొన్నారు. విద్యా వంతులైన నిరుద్యోగ యువతీ యువకులు కోదాడ మెగా జాబ్ మేళాను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసు కోవాలని ఎమ్మెల్యే ఎన్. పద్మావతీ రెడ్డి పిలుపు నిచ్చారు. ప్రతి నియోజకవర్గం లో వేలాది మంది యువత ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారని, ప్రముఖ కంపెనీల ఇంటర్వ్యూ లకు హాజరయ్యేందు కు వారు సుదూర ప్రాంతాల కు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఇప్పుడు వంద లాది కంపెనీ లే ఉద్యోగుల ను ఎంపిక చేసు కునేందుకు కోదాడ కు వస్తున్నందున అర్హులైన యువత ఈ అవకాశాన్ని చేజార్చు కోవద్దని కోరారు. జాబ్ మేళా గురించి సమాచారం తెలియ లేదన్న ఒక్క కారణంతో కూడా అర్హులైన యువతీ యువకులు వెనుక బడ కూడదని పద్మావతీ రెడ్డి పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువజన సంఘాలు, సామాజిక కార్యకర్తలు, శ్రేయోభిలాషులు ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికీ ఈ సమాచారాన్ని చేర వేయాలని కోరారు. ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న అర్హులైన యువతను గుర్తించి జాబ్ మేళాకు తీసుకు రావడాన్ని సమష్టి బాధ్యత గా భావించాలని పిలుపు నిచ్చారు. సెప్టెంబర్ 19న జరిగే కోదాడ మెగా జాబ్ మేళా గ్రామీణ యువత తమ ప్రతిభ ను ప్రముఖ కంపెనీల ప్రతి నిధుల ముందు ప్రదర్శించేందు కు, నేరు గా ఇంటర్వ్యూల కు హాజరై ఉద్యోగాల ను అంది పుచ్చు కునేందుకు అపూర్వ వేదిక గా నిలుస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతీ రెడ్డి పేర్కొన్నారు. అర్హులైన యువత ముందు గానే ఆన్‌లైన్ లో పేర్లు నమోదు చేసు కొని, బయోడేటా ఐదు ప్రతులతో జాబ్ మేళాకు హాజరు కావాలని పిలుపు నిచ్చారు.

## తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు

- నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్



కోదాడ - సెప్టెంబర్ 13 (సత్యనిష్ఠ) తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ లకు స్వయం ప్రతి పత్తి కల్పించే విధంగా శాసనసభ లో బిల్లు ఆమోదించడం పట్ల తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో పాత్రికేయుల తో మాట్లాడు తూ ప్రస్తుతం జరుగు తున్న అసెంబ్లీ సమావేశాల్లో బిల్లును ఆమోదింప జేసి గ్రామ పంచాయతీ లకు ఆర్థిక స్వేచ్ఛను కల్పించేందుకు ప్రత్యేక చొరవ తీసుకొని బిల్లును ప్రవేశ పెట్టిన పంచాయతీ రాజ్, గ్రామీణాభి వృద్ధి శాఖ మాత్యులు సీతక్కకు, బిల్లు ఆమోదించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి మండలి సభ్యుల కు, శాసన సభ్యుల కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా గ్రామాల ను అభివృద్ధి చేసేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బిల్లు ఆమోదం పొందటం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగ వంతంగా జరిగేందుకు దోహద పడుతుందన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్‌గా సామల రామ్‌రెడ్డి

- కోదాడ బార్ అసోసియేషన్ అభినందనలు



కోదాడ సెప్టెంబర్ 13 సత్యానిష్ఠ: గ్రామీణ ప్రాంతం నుంచి తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్‌గా ఎదిగిన రామ్‌రెడ్డి, న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేయాలని ఆకాంక్షించారు, తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ నూతన చైర్మన్ గా ఎన్నికైన సాముల రామ్‌రెడ్డి కి కోదాడ బార్ అసోసియేషన్ సభ్యులు హృదయ పూర్వక అభి నందనలు తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని గ్రామీణ ప్రాంతం (హుజూర్ నగర్ ప్రాంతం) నుంచి వచ్చి, ప్రముఖులను ఎదుర్కొని హైదరాబాద్ లో రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్‌గా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భ ంగా కోదాడ బార్ అసోసియేషన్ ప్రతి నిధులు మాట్లాడుతూ రామ్‌రెడ్డి నాయకత్వం లో తెలంగాణ లోని న్యాయ వాదుల సంక్షేమం, గౌరవం మరియు హక్కుల పరిరక్షణ కు మరింత కృషి చేస్తారని ఆశిస్తున్నా మన్నారు. న్యాయ వాదులతో పాటు అందరికీ ఆయన ఎల్లప్పుడూ అందుబాటు లో ఉంటూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ బార్ అసోసి యేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, సెక్రటరీ రామిశెట్టి రామకృష్ణ, సీనియర్ న్యాయ వాదులు ఎస్ ఆర్ కె మూర్తి , మేకల వెంకట్రావు, కొండల్ రెడ్డి తదితరుల న్యాయ వాదులు శుభాకాంక్షలు తెలిపారు.

## నాడు కూలి నేడు డాక్టరేట్ పట్టా అందుకున్న డాక్టర్ బొజ్జ ఆనంద్

నలగొండ-సెప్టెంబర్ 13( సత్య నిష్ఠ) నల్లగొండ పట్టణ కేంద్రంలో కేశరాజుపల్లికి చెందిన వ్యవసాయ కుటుంబం బొజ్జ వెంకటయ్య పుష్పమ్మ రెండవ సంతానం కుమారుడు బొజ్జ ఆనంద్ చిన్నతనం నుండి ఎంతో పట్టుదల తో తను అనుకున్న పనులలో నిమగ్నమై ఆ పని సాధించి పెట్టేదాకా పట్టు వదలని విక్రమార్కుడు తను చిన్నప్పటినుంచి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యంలో విజయం సాధించే దిశగా ముందు అడుగులు వేస్తూ ఎన్ని కష్టాలు వచ్చినా ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఎదుర్కొని నిలబడే మనస్తత్వం కలిగిన వ్యక్తి రేయి పగలు కష్టపడి నేడు ఉస్మానియా యూనివర్సిటీలో డాక్టర్ పట్టా అందుకున్న నిరుపేద వ్యవసాయ కుటుంబా నికి చెందిన వ్యక్తి బొజ్జ ఆనంద్ తన ప్రాథమిక విద్యాభ్యాసం కేశరాజు పల్లి. పాఠశాలలో పదవ తరగతి చదివి ఆపై చదువులకు నల్లగొండ పట్టణంలో ఇంటర్మీ డియట్ పూర్తిచేసుకుని ఉన్నతమైన చదువులకు హైదరాబాద్‌లో ఉండి ఎంతో




కష్టపడి అద్దె రూమ్‌లో ఉండి చదువు మీద మక్కువ పెంచుకొని పీహెచ్డీపూర్తి చేయాలని కసి పెంచుకొని ఎన్నో కష్టాలు పడి పీహెచ్డీ పూర్తి చేసుకుని నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యా లయం ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన 85వ స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ చాన్సలర్ శివ ప్రతాప్ శుక్లా మరియు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలగరం మరియు ముఖ్య అతిధి భారత్ బయోటెక్ వ్యవస్థా పకులు డాక్టర్ కృష్ణ ఎల్లా చేతుల మీదుగా పీహెచ్డీ పట్టాను అందుకున్నారు. బొజ్జ ఆనంద్ మాట్లాడుతూ తన తల్లిదండ్రులకి మరియు తన అన్న అనిల్ కుమార్ ప్రత్యే కమైన కృతజ్ఞతలు తెలియజేసారు. తన పరిశోధనకు సహకరించిన ప్రొఫెసర్ గుండా ప్రభాకర్ సార్‌కి ప్రత్యేకమైన ధన్య వాదాలు చెల్లించారు. ఉస్మానియా విశ్వవి ద్యాలయం జియాలాజీ ప్రొఫెసర్ గుండా ప్రభాకర్ పర్యవేక్షణలో కనగల్లు మరియు గుర్రంపోడు మండలాల్లో హైడ్రోజియాలా జికల్ అండ్ జియోకెమికల్ స్టడీస్ పొటెన్షి యల్ జోన్లలో ఫ్లోరైడ్,నైట్రేట్,సోడియం స్థాయిలు అధికంగా ఉన్నట్లు గుర్తించి తగు నివారణ చర్యలను సూచించి తన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసి థీసిస్ ను సమర్పించినందుకు డాక్టరేట్ ను ప్రధానం చేశారు. ఆనంద్ ప్రస్తుతం నల్లగొండ మైన్ జియాలజీ డిపార్ట్మెంట్ లో విధులు నిర్వహిస్తున్నారు. డాక్టరేట్ పట్టా సాధించినందుకు తనకు విద్యాభ్యాసం బోధించిన ఉపాధ్యాయులు లెక్చరర్స్ ప్రొఫెసర్లు, కుటుంబ సభ్యులు రక్తసంబందులు గ్రామస్తులు స్నేహితులు అభినందించారు.

## ఎమ్మెస్ న్యూస్ 24X7 ఛానల్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి గణపతుల పంపిణీ

నల్లగొండ-సెప్టెంబర్ 13 (సత్యనిష్ఠ) నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల వద్ద బైరోజు మహేష్ మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు..ఏం ఎస్ న్యూస్ 24X7 ఛానల్ ఎం.డి బైరోజు మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులకు మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు.కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా నల్లగొండ డీఎస్పీ కే. శివరాం రెడ్డిలి హాజరై మట్టి గణపతి విగ్రహాల పంపిణీని ప్రారంభించారు.ఈ సందర్భంగా డీఎస్పీ శివరాం రెడ్డిలి మరియు డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రజలు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకా రం అందించాలని సూచించారు. రసాయన రంగులతో తయారు చేసే విగ్రహాల కంటే సహజమైన మట్టి విగ్రహాలను ఉపయోగించ డం వల్ల నీటి కాలుష్యాన్ని తగ్గించవచ్చని



తెలిపారు. వినాయక చవితి సందర్భంగా పర్యావరణహితమైన మట్టి గణపతులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. యువకులకు మరియు మహిళలకు పేదవారికి మరెన్నో కార్యక్రమాలను నిర్వహిస్తూ నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ యువకులలో ప్రోత్సాహం పెంచడానికి అదేవిధంగా మరెన్నో అవేర్నెస్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నటువంటి మహేష్ గారికి అభినందనలు తెలియజేశారు, అనంతరం మహేష్ గారు ముఖ్య అతిథులను సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసినటువంటి వాకర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ పుల్లారావు,డాక్టర్ పి .వి .ఎన్ మూర్తి, టూ టౌన్ ఎస్ఐ సైదా బాబు, ట్రాఫిక్ ఎస్ఐ విజయభాయి పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## జెవీఆర్ ఈవీ మొబిలిటీ స్టోర్ ప్రారంభించిన, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ - సెప్టెంబర్ 13 (సత్యనిష్ఠ) సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో జేవీఆర్ మొబిలిటీ ఆధ్వర్యంలో ఈ- బైక్స్ ఈ-ఆటో ఎలక్ట్రిక్ వాహనాలకు సంబంధి ంచిన ఈవీ మొబైల్ స్టోర్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహిం చడం పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే గ్రీన్ మొబిలిటీ ప్రజలకు అందుబాటు లోకి తీసుకు రావడం వారి లక్ష్యమని జిల్లేపల్లి వెంకటేశ్వరరావు తెలియచేశారు. ఈ



కార్యక్రమం లో ఆవుల రామారావు , కనగాల వెంకట రామయ్య, నూనె సులోచన, సిపిఎం నాయకులు జుట్టు కొండ బసవయ్య, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు బషీర్, సంస్థ ఎండి జిల్లేపల్లి వెంకటేశ్వర రావు, జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీర ఆంజనేయులు, పట్టణ పుర ప్రముఖులు మరియు మేళ్లచెరువు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కోదాడ నియోజకవర్గ గణేష్ ఉత్సవ కమిటీ



కోదాడ–సెప్టెంబర్ 13(సత్యనిష్ఠ)
కోదాడ సెప్టెంబర్ 13 పట్టణంలో నియోజకవర్గ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నియోజకవర్గ అధ్యక్షులు కోదుమూరి ప్రవీణ్ మరియు టౌన్ అధ్యక్షులు వోరుగంటి పురుషోత్తం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కోదాడ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, ఎప్పుడు ఏ విధంగా కార్యక్రమాలు నిర్వహించాలి, ఎటు వంటి సమస్యలు తలెత్తకుండా ఈ 11 రోజుల గణేష్ ఉత్సవాలను శాంతి యుతంగా, భక్తి శ్రద్ధ లతో, విజయ వంతంగా ఎలా నిర్వహించాలి అనే అంశాలపై విస్తృతంగా చర్చించడం జరిగింది. అలాగే రాబోయే కార్యక్రమాలకు సంబంధించి షెడ్యూల్ ను రూపొందించడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు జల్ల జనార్ధన్ రావు, గంగిరెడ్డి రాకేష్ రెడ్డి, కనగాల నారాయణ, నూనె సులోచన, వి.లక్ష్మి, శైలజ, కట్టకొడు నాగేంద్రా చారి, చిలుకూరి శ్రీను, రాయపూడి వెంకట నారాయణ, చల్లావిజయ శేఖర్, ఉడత విశ్వనాథం, బెలిదే అశోక్, సుద ర్శన్, ఎపూరి గణేష్, బడావోతు రమేష్ నాయక్, వంగోడతు రమేష్ నాయక్, మునగాల నరేష్ యాదవ్, గద్దెల శ్రీని వాస్, వోరుగంటి ప్రభాకర్, అంబాడి సుధాకర్ రెడ్డి, జి. సోమయ్య, కోదు మూరి విశ్వేశ్వర్, చల్లా వెంకటేశ్వర్లు, చల్లా అశోక్, తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అందరి సహకారం తో గణేష్ ఉత్సవాలను ఎటు వంటి సమస్యలు లేకుండా, భక్తి శ్రద్ధల తో, శాంతి యుత వాతావరణం లో విజయ వంతంగా నిర్వహించు కోవలన్నారు.

## కార్మికోద్యమాలపై నిర్బంధాలకు వ్యతిరేకంగా 16న సామూహిక దీక్షలు

- **సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె. మల్లికార్జున్**

**భువనగిరి–సెప్టెంబర్ 13 (సత్య నిష్ఠ)**
కార్మిక హక్కుల కోసం పోరాడుతున్న కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాల్సింది పోయి, కార్మిక ఉద్యమాలపై ప్రభుత్వం అణచివేత చర్యలకు పాల్పడటం దారుణమని సీఐటీయూ (CITU) రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్ మండిపడ్డారు. ఆదివారం రోజున స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరసనలు తెలిపే హక్కును కాలరాస్తూ, అర్ధరాత్రి వేళ ముందస్తు అరెస్టులు చేయడం, 'ధర్నా చౌక్' వద్ద అప్రకటిత నిషేధం అమలు చేయడం పోలీసుల అప్రజాస్వామిక చర్యలను అని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, ఇతర వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్న ఆశా, అంగన్‌వాడీ మరియు ఇతర రంగా కార్మికులపై దమనకాండ సాగించడం సరికాదని



ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వ అణచివేత విధానాలు మరియు నిర్బంధాలకు నిరసనగా సెప్టెంబర్ 16న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించే సామూహిక నిరసన దీక్షలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ కార్మికులకు కనీసవేతనం ఇవ్వాలని,ఆశా వర్కర్లకు రూ.18,000 ఫిక్స్ వేతనం, అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత, వేతన పెంపుతో పాటు ఆర్టీసీ, విద్యుత్, మున్సిపల్, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సామూహిక నిరసన దీక్షల్లో అన్ని రంగాల కార్మికులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్మిక శక్తిని తెలియజేయాలని జె. మల్లికార్జున్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి పాండు ,కోశాధికారి ఎండి పాషా , జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ, గొరిగే సోములు ,జిల్లా సహాయ కార్యదర్శులు తుర్కపల్లి సురేందర్, చెక్క రమేష్, నకిరేకంటి రాము ,పొట్ట యాదమ్మ పాల్గొన్నారు.

## ఏడు శనివారాలు బొర్రాయిపాలెం వెంకన్న దర్శనం ఎన్నో జన్మల పుణ్యఫలం

- **శనివారం వెంకన్న దర్శనం కోసం పోటెత్తుతున్న భక్తులు**
- **ఎక్కడ లేని విధంగా రంగనాథ స్వామి ఆలయం**

**త్రిపురారం --సెప్టెంబర్ 13 (సత్యనిష్ఠ)**
ఏడు వారాలు వెంకన్న స్వామి దర్శనం చేసుకుంటే కోరిన కోర్కెలు తప్పక నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం ఎన్నో ఏళ్ల నుండి అతి పురాతన దేవాలయంగా త్రిపురారం మండలం (ఖురేషిపురం) బొర్రాయిపాలెం గ్రామంలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా కొలువై ఉంది ఏడు శనివారాలు వెంకన్న స్వామి దర్శనం చేసుకుంటే ఎలాంటి కోరికైనా నెరవేరుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శివాలయం ఆంజనేయ స్వామి ఆలయం లక్ష్మీ నరసింహా స్వామి ఆలయం ఆలయాలు ఉండడంతో భక్తులు మరింత శ్రద్ధగా దర్శనానికి వేంచేయుచున్నారు. శనివారం వస్తే చాలు ఉదయం నుండి రాత్రి వరకు పంచామృతాభిషేకాలు ప్రత్యేక పూజలు మహా అన్నదాన కార్యక్రమాలు భజనలు చుట్టుపక్క గ్రామాలు మండలాల భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడం ఎంతో ఆనందదాయకంగా ఉంది అని ఆలయ చైర్మన్ బిట్టు వసంత రవికుమార్ తెలిపారు స్వామి వారి మహిమ వల్లనే కోరిన కోరికలు నెరవేరడంతో భక్తులు విరివిగా




తరలివస్తున్నారని సొంతంగానే అన్నదాన కార్యక్రమాలు అలంకరణలు అభిషేకాలు చేయించుకుంటారని గోపూజ ఇక్కడ ప్రత్యేకమైనదని వెన్నచిలకడానికి నూతన దంపతులు విరివిగా వస్తుంటారని తెలిపారు ఆలయంలో చాలా విశిష్టలు వున్నప్పటికీ జంట నాగుల ప్రత్యేకత 12 మంది అలవార్లు విశిష్టంగా కొలువుదీరడం గోదాదేవి ఆలయం ఉండడంతో ప్రతి సంవత్సరం గోదాదేవి కల్యాణం జరిపించడం జరుగుతుంది ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో ఐదు రోజులపాటు మహా జాతర నిర్వహిస్తుంటారు త్రిపురారం మండలమే కాకుండా జిల్లాలోని పలు మూలల నుండి ఆంధ్రప్రదేశ్ లోని పలు మండలాల నుండి భక్తులు విరివిగా ఇక్కడికి రావడం ఆనవాయితీ నల్గొండ జిల్లాలో ఎక్కడా లేని విధంగా రంగనాథ స్వామి దేవాలయం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉండడం విశేషం ఇక్కడి రంగనాథ స్వామికి శ్రీరంగం రంగనాథ స్వామికి పోలికలు ఉన్నాయని బొర్రాయపాలెం గ్రామాన్ని ఖురేషిపురంగ పిలవడం జరుగుతుందని చిన్న జీయర్ స్వామి పలుమార్లు ఈ ఆలయాన్ని దర్శించడం జరిగింది. కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారమైన శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిత్య గోత్రనామాల



కై వెయ్యినూట పదారు రూపాయలు మాత్రమే తీసుకో వడం జరుగుతుందని ఆలయ ఈవో శేషగిరిరావు తెలిపారు. 7 శనివారాలు వెంకన్న దర్శనం చేసుకున్న భక్తులం దరికీ కోరిన కోరికలు నెరవేరుతాయి అని భక్తులు స్వయంగా అనుభవించిన అనుభవాలే దేవాలయ అభివృద్ధికి తోడ్పడుతున్నాయని ఆలయ చైర్మన్ బిట్టు వసంత రవికుమార్ తెలిపారు